ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 121
పేజీలు : 4

మంగళవారం, జనవరి 20, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## ముగిసిన సీఎం మేడారం పర్యటన

**టీ మీడియా ,జనవరి19,మేడారం:** మేడారం మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా 251 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ పనులను ప్రారంభించడంతోపాటు, రాష్ట్ర చరిత్రలో తొలిసారి హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ సమావేశం మేడారంలో నిర్వహించారు. మంత్రివర్గ సహచరులతో కలిసి అధికారుల బృందం మొత్తం ఆదివారం మేడారం లోనే బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఆదివారం రాత్రి మేడారం హరిత కాకతీయ హోటల్లో

మిగతా 4లో

# 81 సోలార్ గ్రామాలు ఏర్పాటు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఆదాయం

**టీ మీడియా ,జనవరి19, బోనకల్ :** పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1380 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 81 సోలార్ గ్రామాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి, రెడ్కో సీఎండి ఏ. శరత్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి ప్రారంభించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిపై ప్రభుత్వం పూర్తి ఖర్చు భరిస్తూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి ఉత్పన్నమైన విద్యుత్తును సొంత అవసరాలకు వినియోగించుకుంటూ, మిగిలింది గ్రిడ్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద 1380 కోట్ల ఖర్చుతో 81 సోలార్ గ్రామాలను తీసుకోవడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలు ఉండగా, అందులో బోనకల్ మండలంలో ఉన్న అన్ని 22 గ్రామాలను 306 కోట్లతో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేశామని అన్నారు. 24 కోట్ల రూపాయలతో రావినూతల గ్రామంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సోలార్ రూఫ్ టాప్ సంవత్సరానికి 14 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, అవసరమైన విద్యుత్ మనం వినియోగించు కొని, మిగిలినది గ్రిడ్ కు అమ్ముకుంటే ప్రభుత్వం యూనిట్ కు 2 రూపాయల 57 పైసల చొప్పున చెల్లించడం జరుగుతుందని అన్నారు.గతంలో ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించేవారని, నేడు అదే విద్యుత్ శాఖ ప్రజలకు నగదు చెల్లించేలా పథకాన్ని రూపొందించామని అన్నారు. ఈ పథకాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, అవసరం మేరకు మాత్రమే కరెంట్ వాడుకుంటూ మిగిలిన విద్యుత్తు అమ్మడం ద్వారా ఆదాయం పొందాలని డిప్యూటీ సీఎం సూచించారు.బోనకల్ మండలంలో ప్రతి రైతుకు వ్యవసాయ పంప్ సెట్ లు కూడా సోలార్ ద్వారా నడిచేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంట ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా కూడా రైతులు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టామని అన్నారు. సోలార్ పంప్ సెట్ ను షెడ్ లా కూడా ఉపయోగ పడుతుందని అన్నారు. పంట పొలాల్లో మిగిలిపోయిన గడ్డిని కాల్చి వేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని, రైతులు ఎవరు దయచేసి పొలాలకు నిప్పు పెట్టవద్దని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పర్యావరణ కాలుష్యం వల్ల మన జీవనానికి ప్రమాదం ఏర్పడుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎసచవతీతీచ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పరిరక్షణకు ఉద్యమాలు

- సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా

**టీ మీడియా ,జనవరి19,ఖమ్మం :**



వామపక్షాల పోరాట ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని కార్పొరేట్కు సానుకూలంగా వ్యవహరిస్తూ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. ఉపాధి హామీ పథక పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం సోమవారం ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్ హాల్లో ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డి. రాజా మాట్లాడుతూలి అనేక ఏళ్ల పాటు వామపక్ష పార్టీలు పోరాడి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సాధించాయని ఇప్పుడు బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలు 40 శాతం వ్యయం భరించాలంటూ పథకానికి తూట్లు పొడుస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ పేదల కోసం తీసుకు వచ్చిన ఈ పథకాన్ని కార్పొరేట్ సంస్థల కోసం రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో వివిధ రాజకీయ పక్షాల పరిస్థితిని ఆయన వివరించారు. మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు కలిసి వచ్చే పార్టీలతో కలిసి పనిచేయాలని రాజా కోరారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ నాలుగు లేబర్ కోడ్ను తీసుకు వచ్చిందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న 10 జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా జాతీయ కౌన్సిల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు.లి ఢిల్లీ లో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిందని దీనిని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

నిపుణులతో చర్చించి దీనిపై కమ్యూనిస్టు పార్టీ ఒక కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ మీడియా ,జనవరి19, భద్రాద్రి కొత్తగూడెం :**

గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న



మిగతా 4లో







## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

**-తహసీల్దార్ సిహెచ్, సుధాకర్**

**టీ మీడియా ,జనవరి19,కామేపల్లి :**ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని తహసీల్దార్? సిహెచ్ సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం నాడు ప్రజావాణి సందర్భంగా తహసీల్దార్? కార్యాలయంలో ధరఖాస్తులను స్వీకరించారు.అనంతరం తహసీల్దార్? సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ.. కామేపల్లి, మండల ప్రజలందరూ తమ సమస్యలు ఏమున్నా నేరుగా ప్రతీ సోమవారం మండల కేంద్రంలో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదును అందజేయాలన్నారు. ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులకు సాధ్యమైనంత మేర కార్యాలయంలోనే పరిష్కారం జరుగుతుందని.. ఇక్కడ పరిష్కారం కాకపోతే కలెక్టర్? దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.



## పిండిప్రోలులో ఉచిత వైద్య శిబిరం

**టీ మీడియా, జనవరి 19 ,తిరుమలాయపాలెం** :ప్రజల ఆరోగ్యమే మా బాధ్యతగా మహాభాగ్యం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఖమ్మం అఖిల కంటి ఆసుపత్రి వైద్యులు మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఖమ్మం అఖిల కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచిత సేవలు అందించారు పిండిప్రోలు 300 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు ఈ సందర్భంగా ఖమ్మం అఖిల కంటి ఆసుపత్రి మేనేజ్మెంట్ కుతుంబాక మధు మాట్లాడుతూ మా ఆసుపత్రిలో పేదలకు 3 కంటి ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నామని ఆరోగ్యశ్రీ ఈ హెచ్ సి ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త ఉపసర్పంచ్ చామకూరి రాజు పరికపల్లి చంద్రశేఖర్ గోకినపల్లి వెంకటేశ్వర్లు పిడతల రవీందర్ డాన్ ఆసుపత్రి సిబ్బంది ఆప్టాలజిస్ట్ సాయికుమార్ కోఆర్డినేటర్ వరప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది మేగడ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు రాతలు బాధాకరం

**జిల్లా అధ్యక్షుడు వీరభద్రం యాదవ్**



**టీ మీడియా ,జనవరి 19 , కామేపల్లి :** అభివృద్ధి , ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా మన్ననలను పొందుతున్న గౌరవ డిప్యూటీ సీఎం విక్రమార్క బట్టి పై ఆంధ్రజ్యోతి పత్రికలో తప్పుడు రాతలు రాయడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ ఓ బి సి విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్ర యాదవ్ అన్నారు. కామేపల్లి లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు గనుల వేలం పాటకు సంబంధించి ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనంరాయడందురదృష్టకరమన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పదవి ఉన్న లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాల్లో వారికి అండగా నిలబడుతున్న మచ్చలేని నాయకుడిపై తప్పుడు కథనాలు శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఆంధ్రజ్యోతి పత్రిక క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి తప్పుడు కథనాలు రాస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనీ హెచ్చరించారు.

# మల్లికను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా ,జనవరి 19 ,తిరుమలాయపాలెం:**మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన 9వ వార్డుకు చెందిన రామనబోయిన మల్లిక, కూలీ పనికి వెళ్లిన క్రమంలో పాముకాటుకు గురైంది.కాటువేసింది పెంజర కావడంతో తీవ్ర అనారోగ్యానికి గురికాగా అత్యవసర చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు.వారం రోజుల అనంతరం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో ఇంటి దగ్గరే ప్రథమ చికిత్స పొందుతూ..వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా, బిఆరచవతీతీచస్ పార్టీ గ్రామ నాయకులతో విషయం తెలుసుకున్న బిఆరచవతీతీచస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి భర్త రాము,కొడుకు యశ్వంత్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించినారు. పూర్తిగా కోలుకునే వరకు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఏ కష్టం వచ్చినా పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, బిఆరచవతీతీచస్ 7వ వార్డు సభ్యులు గుజ్జ రామకృష్ణ,గ్రామ సీనియర్ నాయకులు అంగిరేకుల రమణరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్,



మండల నాయకులు వీరస్వామి, బిఆరచవతీతీచస్ గ్రామ నాయకులు రామనబోయిన బుచ్చాలు, పులిపలుపుల రమేష్,చింతల వీరయ,సోమయ్య, లింగయ్య, సుదీర్,సతీష్,గోపి, వెంకటేష్, లింగయ్య, లింగరాజు,మధు, డ్యానీ,మహేష్, వినయ్ కుమార్,వివేక్,కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.




## సీఎం కప్ క్రీడా పోటీలు

**జనవరి 21, 22 తేదీల్లో నిర్వహణ**

**టీ మీడియా, జనవరి 19 ,తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో జనవరి 21, 22 తేదీల్లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త ఉపసర్పంచ్ చామకూరి రాజు తెలిపారు.పిండిప్రోలు కేశవాపురం తెట్టెలపాడు అజ్మీర తండా తాళ్లచెరువు గ్రామాలకు చెందిన ఆసక్తి గల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని నిర్వాహకులు వెల్లడించారు.ఈ క్రీడా పోటీలు జనవరి 21 మరియు 22 తేదీల్లో పిండిప్రోలు గ్రామంలో జరగనున్నాయి. పాల్గొనదలచిన క్రీడాకారులు ఎటువంటి రుసుము లేకుండా ఆన్?లైన్ ద్వారా నమోదు చేసుకోవడం తప్పనిసరి అని తెలిపారు.ఈ పోటీలు గ్రామ సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం ఈ కార్యక్రమంప్రధాన లక్ష్యమనిపేర్కొన్నారు.యువతను ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ప్రోత్సహించడంతో పాటు గ్రామస్థాయిలో క్రీడలకు ప్రాధాన్యం పెంచడమే సీఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువజన సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## జీపీ రికార్డ్ తనిఖీ చేసిన ఏపీవో

**టీ మీడియా,జనవరి19, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్? సోమవారం తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్ సహకారంతో కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆరా తీశారు. విధుల్లో ఎటువంటి జాప్యం వహించరాదని సూచనలు చేశారు. నిర్ణీత సమయంలో ఇంటి పనులు 100 శాతం వసూలు అయ్యే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని ఉద్దేశించారు. ఈ తనిఖీల్లో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో ఆదివాసీల జీవన విధానం

**-ఉట్టిపడేలా శిలాఫలకాలు**

**టీ మీడియా , జనవరి 19,ములుగు బ్యూరో** :మేడారంలో సమ్మక్క-సారలమ్మ ఆలయ పునర్నిర్మాణం , అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో కనిపించే ఫ్రేమ్డ్ ప్లేట్లు లేదా ప్లాస్టిక్ బోర్డులలా కాకుండా, ఇక్కడ ఆదివాసీల జీవన విధానం , వారి సంస్కృతి ఉట్టిపడేలా అత్యంత ప్రత్యేకంగా వీటిని రూపొందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ శిలాఫలకాలను ప్రారంభించారు. ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల శైలిని ప్రతిబింబించేలా, రాయిని సహజంగా ఉంచి దానిపైనే వివరాలను చెక్కడం ఈ శిలాఫలకాల ప్రధాన ప్రత్యేకత.క్ష్మీఅఒఱు: ఈ రెండు ముస్లిం దేశాల్లో భారత్?కు అసలైన 'స్నేహితుడు' ఎవరు?ఈ శిలాఫలకాల చుట్టూ గిరిజన మహిళల రూపరేఖలు కలిగిన శిల్పాలను, అలాగే వారి సంప్రదాయంలో కీలకమైన డప్పు వాయిద్య కళాకారుల ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఆదివాసీల జీవన విధానంలో కొమ్ముబూరలు, డప్పు వాయిద్యాలు , గిరిజన నృత్యాలకు ఉన్న ప్రాముఖ్యతను ఈ శిల్పాలు చాటిచెబుతున్నాయి. కేవలం పనుల వివరాలకే పరిమితం కాకుండా, గుడి చరిత్రను , గిరిజన సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించేలా వీటిని తీర్చిదిద్దారు. అటవీ శాఖ అధికారులు, ఐఏఎస్ అధికారులు , దేవాదాయ శాఖకు సంబంధించిన ముఖ్య కార్యదర్శుల నుండి కింది స్థాయి అధికారుల వరకు, ఈ అభివృద్ధి పనుల్లో భాగస్వాములైన అందరి పేర్లు చిరకాలం నిలిచిపోయేలా గ్రానైట్ రాళ్లపై చెక్కించారు. మేడారానికి వచ్చే భక్తులకు గిరిజన సంస్కృతిని పరిచయం చేస్తూ, ఈ శిలాఫలకాలు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.




## మొదటి పాలకవర్గ సమావేశం

**టి మీడియా , జనవరి19 , ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు పంచాయతీలో సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవి అధ్యక్షతన సోమవారం మొదటి పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీదేవి రైతులను కోతుల బెడద నుంచి రక్షించేందుకు కోతులను పట్టాలని తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై పాలకవర్గం ఏక అభిప్రాయంగా తీర్మానించడంతో ఆమోదించేందుకు జిల్లా కలెక్టర్ కు పంపించారు. అలాగే గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సర్పంచ్ చర్చించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు సుభద్ర , వార్డు మెంబర్లు జూకంటి పుష్పవతి, ఎలటూరి నాగమణి, కర్ణం అరుణ గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల అలసత్వం

ఎన్నికలు ముగిసి నెల గడిచినా...

బోర్డుపై మారని పాత సర్పంచ్ ల పేర్లు....

**టీ మీడియా,జనవరి19, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారుల పనితీరు ప్రశ్నార్థకంగా మారింది. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి అయి కొత్త సర్పంచ్?లు బాధ్యతలు స్వీకరించి నెల గడుస్తున్నప్పటికీ, మండల కార్యాలయంలో ప్రదర్శిస్తున్న అధికారిక బోర్డుపై ఇప్పటికీ పాత సర్పంచ్?ల పేర్లే దర్శనమిస్తున్నాయి. ప్రజల చేత ఎన్నుకోబడిన కొత్త ప్రజాప్రతినిధుల వివరాలను అధికారికంగా నమోదు చేయకపోవడం అధికారుల తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు. కనీసం కార్యాలయంలోని నోటీసు బోర్డులు సైతం నవీకరించలేని పరిస్థితి ఉంటే, పాలన ఎలా సాగుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాల్సిన బాధ్యతాభావం, పారదర్శకత సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొరవడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల అలసత్వం వల్ల గ్రామపంచాయతీ వ్యవస్థపై ప్రజల్లో అపనమ్మకం పెరుగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే అధికారిక రికార్డులు, బోర్డులు నవీకరించి, ప్రజాస్వామ్య విలువలకు తగిన గౌరవం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.






## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సిఐ గోపాలకృష్ణ.

**టీ మీడియా, జనవరి19 ,చింతూరు:**రోజు రోజుకు పెరిగి పోతున్న సైబర్ నేరాలపై ప్రజలు యువత అప్రమత్తంగా ఉండాలని చింతూరు సిఐ గోపాలకృష్ణ యువకులను కోరారు. ఏడుగురాళ్లపల్లిలో సోమవారం యువకులను అప్రమత్తం చేశారు.సెల్ ఫోన్ లో అపరిచిత వ్యక్తుల కు సమాచారం ఇవ్వద్దని, ఫోన్ లొ వచ్చినటువంటి వెబ్ లింక్ లను క్లిక్ చేయవద్దని.ఆన్ లైన్ గేమ్ లకు బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని.మోసగాళ్ల బారిన పడకుండా ఆధార్ బ్యాంక్ ఎకౌంట్ వివరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వివరించారు.తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభ ఆశ జూపే వారి వివరాలను పోలిసులకు తెలిజేయాలని చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ నేతృత్వంలో చింతూరు ఎసచవతీతీచ రమేష్ ఆధ్వర్యంలోపోలీస్ శాఖ కార్యక్రమాన్ని ఏడుగురాళ్లపల్లి గ్రామంలోయువత తో సభ నిర్వహించారు. అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలు, స్త్రీలపై అఘాయిత్యాలు చేయటం తీవ్రమైన నేరము అనే విషయాలను వివరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## స్వేఛ్ఛా సమానత్వంకోసం పోరాటం

గ్రామాల్లో ఐద్వా జెండా పండుగ

**టీ మీడియా,జనవరి19, సింగరేణి (కారేపల్లి):** మహిళలకు స్వేఛ్ఛా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని ఐద్వా వైరా డివిజన్? అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. సోమవారం కారేపల్లి మండలం మాణిక్యారం, గాంధీనగర్?లో ఐద్వా జాతీయ మహాసభలు పురష్కరించుకోని జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ ఈనెల25 నుండి 28 తేది వరకు హైదారాబాద్?లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్థిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటితంగా పోరాడుదామన్నారు. ఈనెల 25న హైదరాబాద్?లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్? కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, కేసగాని నీలిమ, మేకల స్వరూప రాణి, బానోతు సరోజ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ సర్పంచ్‌ను సన్మానించిన అధికారులు

**టీ మీడియా,జనవరి19, సింగరేణి (కారేపల్లి) :** భాగ్యనగర్? తండా గ్రామపంచాయితీ సర్పంచ్? బానోత్? హీరాలాల్? ను మండల విద్యాధికారి దుగ్గిరాల జయరాజ్? సన్మానించారు. సోమవారం మండల వనరుల కేంద్రానికి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన సర్పంచ్? హీరాలాల్?ను స్వాగతం పలికిన అధికారులు శాలవతో సన్మానించారు. ఈసందర్భంగా భాగ్యనగర్?తండా గ్రామపంచాయతీలోని పాఠశాలలో సమస్యలను ఎంఈవో వివరించారు. పాఠశాలలో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించాలని సర్పంచ్? కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు వాంకుడోత్? గాంధీ, రాంబాబు, ఉపాధ్యాయులు బానోత్? శ్యామ్?, లావుడియా లక్ష్మణ్? తదితరులు పాల్గన్నారు.





## ప్రజా గొంతుక టీ మీడియా (తెలుగు డిజిటల్)

తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్

**టీ మీడియా కామేపల్లి, జనవరి 19:** టీ మీడియా, డిజిటల్ మీడియా రంగంలో సామాన్యుడి గొంతుక అని తాసిల్దార్ సిహెచ్. సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, డాక్టర్ నెల్లూరి చందన, ఏపీవో అద్దంకి శ్రీరాణి, మండల పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉదయ్ భాస్కర్ అన్నారు. టీ మీడియా , డిజిటల్ మీడియా దినపత్రిక నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో రంగులు రంగులతో రూపొందించిన క్యాలెండర్ ను కామేపల్లి తాసిల్దార్ కార్యా లయంలో మీడియా రిపోర్టర్ ఇనుప నూరి చంద్రశేఖర్ తో కలిసి సోమవారం నాడు లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్షరమే ఆయుదంగా ముందుకు సాగుతుందన్నా రు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి, సమాజ శ్రేయసే లక్ష ?యంగా నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు. జర్నలిజంలో టీ మీడియా డిజిటల్ మీడియా రంగంలో ప్రత్యేక స్థానం అన్నారు. ప్రత్యేక కథనాలతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన పత్రిక టీ మీడియా అన్నారు. టీ మీడియా యాజమాన్యానికి, టీ మీడియా జర్నలిస్టుల కు ఈ సందర్భంగా వారు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వాతావరణం లో జరిగిన టీ మీడియా దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టి ఏ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి పి. వేదిత, జీపీవో లు, తాసిల్దార్ కార్యాల యం సిబ్బంది దోమకొండ ఉపేందర్, మాలపోలు రమేష్, మండల పరిషత్ సిబ్బంది అనిల్, , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ



**ఖమ్మం రూరల్ :** మండలంలోని పెద్దతండ గ్రామపంచాయతీలో గల జలగం నగర్‌లో శ్రీ మాతృ మహిళా మండలి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ సోమవారంతో పూర్తయింది. ఈ మేరకు సోమవారం మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించుకోగా ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మిర్యాల రామకృష్ణ హాజరై సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు కుట్టు మిషన్ ఉచితంగా అందించాలని ఆయనను కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. శిక్షకురాలు ఎండి చాందిని సారథ్యంలో రెండు నెలలు ఈ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.



## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**టీ మీడియా ,జనవరి19,ఖమ్మం:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26 నాడు కలెక్టర్ సందేశం తయారి నిమిత్తం ప్రతి శాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలు క్లుప్తంగా అందించాలని అన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన మంగిలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆరచవతీతీచ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ బస్ సర్వీస్ ల పునరుద్ధరణ

**టీ మీడియా ,జనవరి19,మణుగూరు:** సింగరేణి కార్మికులు నివాసం ఉండే పీవీ కాలనీ ఏరియా మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీస్ లు సోమవారం నుంచి తిరిగి పున ప్రారంభం కావటం పట్ల ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమితి సింగారం ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆర్టీసీ యాజమాన్యం సుమారు రెండు నెలల నుంచి పీవీ కాలనీ ఏరియాకు బస్ సర్వీస్ లు నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు.దీంతో బస్ సర్వీస్ లపై ఆధా రపడిన కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు, అవస్థలు ఎదుర్కొన్నారని ముఖ్యంగా మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కార్మిక కుటుంబాలు ఇబ్బందు లను వివరిస్తూ స్థానిక డిపో మేనేజర్ శ్యామ్ సుందర్ కు వినతి పత్రాన్ని అందజేయడంతో టీబీజీకేఎస్ చేసిన విజ్ఞప్తి పీవీ కాలనీ ఏరియా ప్రయాణికుల శ్రేయస్సును దృష్టి లో ఉంచుకొని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్ సోమవారం నుంచి కాలనీ ఏరియా మీదుగా బస్ సర్వీస్ లు కొనసాగించడానికి ఆదేశాలు ఇవ్వడం సంతోషకరమైన అంశం చెప్పారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఖమ్మం అరచవతీతీచం శరీరామ్ నాయక్ కు, డిపో మేనేజర్ శ్యామ్ సుందర్ కు, సూపరిండెంట్ సురేందర్ కు, కాంట్రాక్టర్ కిషోర్ నాయక్ కు కృతజ్ఞతలు తెలి పారు.

# అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎసచవతీతీచం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మందిగ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు.శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు.గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పోస్ట్ ఆఫీస్?లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్?ఎస్?పీఎస్ పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా,గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్?రత్ వలి, ఏపీవో రంగ, ఎస్ బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిపై అవగాహన

**టీ మీడియా ,జనవరి19,చుంచుపల్లి :** టీబీ ముక్త్ భారత్ క్యాంపెయిన్?లో భాగంగా సోమవారం జూలూరుపాడు టీబీ యూనిట్ పెనగడప పీహెచ్?సీ పరిధిలో గౌతపూర్, సేవింగ్ ప్లేయిన్ గ్రామస్తులకు డాక్టర్ నేహా అమ్రిన్ అధ్యక్షతన టీబీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుండి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని
క్షయ వ్యాధిగ్రస్తుడు మందులు వాడుతున్నంత కాలం నెల నెలా రూ.1000 పోషణ భత్యం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి అనుమానితుల వద్ద నుండి తెమడ శాంపిల్స్ సేకరించిన?ట్లు వెల్ల?డించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్?వైజ?ర్, ఎంఎల్?హెచ్?పీ, హెచ్?వీ, ఏఎనచవతీతీచంలు, ఆశాలు, టీబీ అలర్ట్ ఇండియా ఎక్స్?రే నిపుణులు, పాల్గొన్నారు.



# బాధ్యతతో భద్రత మెరుగు

**-ఏసీపీ తిరుపతి రెడ్డి**




**టీ మీడియా ,జనవరి19,ఖమ్మం రూరల్ :** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణ నష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటు బెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు.

**అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే విజయం**

ఈ కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, డ్రైవర్లు, రైతులు, వ్యాపారులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు అందరూ భాగస్వాములుగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ సీఐ ముష్కరాజ్, పలువురు ఎసచవతీతీచలు, ఇతర పోలీస్? సిబ్బంది పాల్గొన్నారు.త్యాలరావు, హజ్?రత్ వలి, ఏపీవో రంగ, ఎస్ బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## డోర్ టూ డోర్‌కు బాకీ కార్డుతో వెళ్లాలి

- **కార్పొరేషన్‌పై గులాబీ జెండా ఎగురవేయాలి**
- **ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ వద్దిరాజు**

**టీ మీడియా ,జనవరి19, కొత్తగూడెం**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలం అయిందని, ఇచ్చిన హామీలు బాకీగా ఉన్నాయని, డోర్ టూ డోర్ బాకీ కార్డుతో వెళ్లాలని, కొత్తగూడెం కార్పొరేషన్‌పై గులాబీ జెండా ఎగురవేయాలని ఎంపీ వద్దిరాజు రవి చంద్ర అన్నారు. సోమవారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావుతో కలిసి వద్దిరాజు మాట్లాడారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. భద్రాద్రి జిల్లాలో కార్పొరేషన్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ప్రతిపాదన చేసినట్లు గుర్తుచేశారు. 60 డివిజన్లను గులాబీ శ్రేణులు కైవసం చేసుకుని కార్పొరేషన్‌పై గులాబీ జెండా ఎగురవేయలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని అందువల్లనే బాకీ కార్డులను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో సర్వే చేసి విజయవకాశాలు ఉన్నవారికే టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. హై కమాండ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైనల్ చేసిన జాబితా వరకే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ.. కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లెందు, అశ్వరావుపేట, మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. జిల్లాలోని ఎన్నికల లేని పంచాయతీలు, మండలాల్లో ముఖ్య నాయకులు కొత్తగూడెం కార్పొరేషన్‌లో ప్రచారానికి తరలి రావాలని కోరారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పట్టుదలతో పనిచేసి కార్పొరేషన్‌లో గులాబీ జెండాను ఎగురవేసి కేటీఆర్‌కి బహుమతిగా ఇస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు అన్నవరం భాషా, మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, దామోదర్, సింధు తపస్వి, బొంతల వీరయ్య, రాజు గౌడ్, కనకేష్, కొట్టి వెంకటేశ్వర్లు, మల్లెల రవిచంద్ర, మాజీ ఎంపిపి బాదావత్ శాంతి పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం

బసచేసిన సీఎం సోమవారం ఉదయం మేడారం గద్దెల ప్రాంగణానికి చేరుకున్నారు. మేడారం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులను ప్రారంభించి, పైలాన్ ఆవిష్కరించారు. అక్కడినుండి గద్దెల ప్రాంగణానికి చేరుకొని తనతో పాటు మనవడిని తులాభారం వేసుకుని ఎత్తు బంగారం సమర్పించారు. అనంతరం మంత్రివర్గ సహచరులతో కలిసి సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి సహా మంత్రివర్గ సహచరులను మంత్రి సీతక్క ఘనంగా సన్మానించారు. అనంతరం సీఎం హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరారు.

# గిరిజనులకు పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

- **ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**టీ మీడియా ,జనవరి19, భద్రాచలం**

మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి ఎంతో నమ్మకంతో వారి సమస్యలను విన్నవించడానికి వచ్చే గిరిజనులకు సత్వరమే న్యాయం జరిగేలా, అలాగే ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు.

అర్జీలు ఇలా ఉన్నాయి. పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కోసం, పట్టా భూములకు రైతుబంధు రుణాల కోసం, తమ పంట పొలాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుటకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కోసం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుటకు, ట్రైకర్ రుణాలు ఇప్పించుటకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుటకు, గిరిజన గ్రామాలలో వ్యవసాయ భూములకు కరెంటు, బోరు, మోటారు ఇప్పించుటకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు చేసుకొనుటకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ పెన్షన్లకు, అలాగే ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ సంబంధించిన ప్రోత్సాహకాలు ఇప్పించుటకు, ఇందిరమ్మ ఇండ్లలో సౌకర్యాలు కల్పించుటకు, ఇతర ఆర్థిక ప్రయోజనాలకు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. అర్జీలు అన్ని సంబంధిత యూనిట్ అధికారులు గ్రామాల వారీగా ఆన్లైన్లో పొందుపరచి, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్‌సిఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడిఎం హెచ్ఓ సైదులు, ఏపీఓ పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పివిటిజి అధికారి గన్యా, డిటిఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డిఎంజిసిసీ సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఈఓ లింగ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూర్య, ఎల్‌టిఆర్‌డి టి.నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, గొంది వెంకటేశ్వర్లు, జయరాజ్, మోహన్, భార్గవి పాల్గొన్నారు.